


## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్,మార్చి 23ప్రభాతవార్త** సీఎం రేవంత్‌రెడ్డిని కొడంగల్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైద్రాబాద్‌లోని జూబీహిల్స్ లో ఆయన స్వగృహంలో సీఎంను కలిసి పుష్పగుచా ్ఛన్ని అందించారు.సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్, పెద్దనందిగామ మాజీ సర్పంచ్ సంజీవ్‌రెడ్డి, ఇందనూర్ మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి,నాయకులు సత్తిరెడ్డి, మల్లేషంలతో పాటు చిన్ననందిగామ కాంగ్రెస్ నాయకులు దుత్తు తదితరులున్నారు.ఈ సందర్భంగా వీరశైవలింగాయత్ సంఘం సభ్యులు మల్లేషం సీఎంకు బస వేశ్వరుని విగ్రహాన్ని అందజేశారు.


సీఎంకు బసవేశ్వరుడి విగ్రహాన్ని అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రైలుకింద పడి వ్యక్తి దుర్మరణం

**తాండూరు, మార్చి 23, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు రైలు దిగుతుండగా అదుపుతప్పి కింద పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ సంఘట వికారాబాద్ జిల్లా తాండూరు రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణంలోని పాత తాండూరుకు చెందిన కనకం శివకుమార్(45) పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలో అన్నదాత ఫర్టిలైజర్ షాపును నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా శుక్రవారం రాత్రి తాండూరు రైల్వే స్టేషన్‌లో ముంబై ఎక్స్‌ప్రెస్ రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి రైలుకింద పడిపోయాడు. దీంతో అతని తల, శరీరం రెండు బాగాలై అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.


బాధితుడిపై దాడిచేస్తున్న వడ్డీ వ్యాపారి

## తాండూరులో వడ్డీ వ్యాపారి వీరంగం

### డబ్బులు చెల్లించడం లేదంటూ బాధితునిపై దాడి

### పోలీసులకు ఫిర్యాదు కేసు నమోదు

**తాండూరు, మార్చి 23, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో వడ్డీ వ్యాపారి వీరంగం సృష్టించాడు. తన వద్ద తీసుకున్న డబ్బులు చెల్లించడం లేదని బాధితున్ని దారుణంగా చితకబాదాడు. ముష్టిగుద్దులతో పాటు కర్రతో ఇష్టానుసారంగా దాడిచేశాడు. అప్పుతీసుకున్న వ్యక్తిని ఇంట్లో నిర్బందించి చితకబాదిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతూ తీవ్ర కలకలం రేపింది. చివరకు బాధితుడి పిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి విచారణ చేపట్టారు. ఇందకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణ శివారులోని రాజీవ్‌కాలనీలో నివాసముంటున్న బాలయ్య ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తాండూరు పట్టణం గాంధీనగర్‌కు చెందిన మ్యాదరి అనంతయ్య కుమారుడు మ్యాదరి రవి దగ్గర బాలయ్య డబ్బులు తీసుకున్నాడు. తీసుకున్న డబ్బులు చెల్లించకపోవడంతో మ్యాదరి రవి బాదతుడు రవిని మరీ నిర్బందించి దారుణంగా దాడి చేశాడు. దాడి చేసిన వీడియో సామాజిక మాద్యమాల్లో రవడంతో పాటు .. ఈ విషయంపై బాధితుడు బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### బషీర్,మహముద్


కొడంగల్‌లో భగత్‌సింగ్ వర్ధంతిలో పాల్గొన్న సీపీఐ నాయకులు

**కొడంగల్,మార్చి 23ప్రభాతవార్త**

భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్,నియోజకవర్గ బాధ్యులు ఎండీ.మహముద్‌లు అన్నారు.శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు నేటి యువత భగత్‌సింగ్,రాజు గురు సుఖదేవులను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.భగత్‌సింగ్ తన చిన్నతనంలోనే 23ఏళ్ళ ప్రాయంలో దేశ స్వాతంత్రం కోసం ఉరి కొయ్యను సైతం లుక్కచేయకుండా తన ప్రాణాలను అర్పించిన మహనీయుడిని కొనియాడారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు మూతుల రాజు,మల్లప్ప,ఎండీ. ముస్తాఫా, లక్ష్మణ్,ఎండీ,ఖలీల్,శ్రావణ్,రరాజు,భీములు,అనిల్‌కుమార్,శేఖర్,బసప్ప తదితరులు పాల్గొన్నారు.

**ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో ..**

భగత్‌సింగ్ ఆశయాలను సాధించేందుకు యువత ముందుకు రావాలని ఆర్ఎస్‌యూ రాష్ట్ర అద్యక్షులు భీమరాజు అన్నారు. ఆర్ఎస్‌యూ అద్వర్యంలో శనివారం కొడంగల్‌లో భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఆర్ఎస్‌యు నాయకులు వెంకటేష్,భరత్,విక్కీ,భూమిక,ప్రమీల,అనురాధ,భావన,అనూష,శ్వేత,రమ్య,కావేరి తదితరులు పాల్గొన్నారు.అలాగే తెలంగాణా రైతుసంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో భగత్‌సింగ్ వర్ధంతిని జరుపుకున్నారు.అలాగే జిల్లా బీసీ సేన అద్యక్షులు కన్నోజు వెంకటేశ్వర్లు అద్వర్యంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని జరుపుకున్నారు.

## కోడిపందెం రాయుళ్ల అరెస్ట్

### నగదు స్వాధీనం

**ఘట్‌కేసర్, మార్చి 23, ప్రభాతవార్త:** కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రూ.1,600లు స్వాధీనం చేసుకున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అవుషాపూర్‌లో మోడి బిల్డర్‌లోని వెంచర్ ఖాళీ స్థలంలో శుక్రవారం మధ్యాహ్నం కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారంతో ఘట్‌కేసర్ ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బందితో వెళ్లి తనిఖీ చేయగా వారు పారిపోతుండటంతో పట్టుకున్నారు. కోడిపందాల్లో పాల్గొన్న అన్నపురెడ్డి రవి, బండారి శీను, ముద్దినేని కృష్ణంరాజు, మారెళ్ల చాణక్యరాజులను ఆదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.1,600లు నగదును స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ గేమింగ్ చట్టం ప్రకారం నలుగురిపై కేసు నమోదు చేశామని మంగళవారం కోర్టుకు రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

# ఎంపి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు..

### టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్


మాట్లాడుతున్న వజ్రేశ్‌యాదవ్,పాల్గొన్న పలువురు నాయకులు

**శామీర్‌పేట, మార్చి 23, ప్రభాతవార్త**

ఎంపి ఎన్నికల్లో ప్రజలు మాత్రం అధికార కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గచూపుతున్నారని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకంకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుంచి అధికార కాంగ్రెస్ పార్టీకి 50 వేల మెజార్టీని ఇస్తామని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోట కూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్కా జ్‌గిరి ఎంపి పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండి ఏడు మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నా ప్రజ లు మాత్రం అధికార కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలకు ఆకర్షితులు అవుతున్నారని ఆయన అన్నారు. మాజీ మాంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి ఐదేళ్లలో అక్రమాలు, భూకబ్జాలకు, విద్యా వ్యాపారంకు పాల్పడినట్లు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆరోపించారు. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరటానికి ఆయన పార్టీ అధిష్టానం చుట్టూ తిరుగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే మల్లారెడ్డి చేరాలంటే ముందుగా అక్రమాలను తొలగించుకోవాలని, ప్రభుత్వ భూముల కబ్జాలను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని, సిఎం రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని, తిట్టిని మాటలను వెనక్కి తీసు కోవాలని, మేడ్చల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2003సంవత్స రం వరకు ఉన్న నీ ఆస్తులు ఎన్ని, 2023వరకు ఇపు డు ఉన్న ఆస్తులు ఎన్ని అనేవి ప్రకటించాలని ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో బోగస్ ఓట్లుతో పాటు డబ్బులు పెట్టి గెలిచారని ఆయన విమర్శించారు. దమ్ము,ధైర్యం ఉంటే ఓ ఐదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉండాలని ఎమ్మెల్యే మల్లారెడ్డికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ సవాల్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14ఎంపి సీట్లను కైవసం చేసుకునే విధంగ పనిచేస్తుందని, మల్కాజ్‌గిరి ఎంపిగా భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతామహేందర్‌రెడ్డి విజయం సాధించటం ఖాయమని తోటకూర వజ్రేశ్ యాదవ్ స్పష్టం చేశారు...మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఆదివారం ఉదయం 10గంటలకు తూంకుంటలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో జరుగుతుందని పార్టీ నాయకులు, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోట కూర వజ్రేశ్‌యాదవ్ కోరారు.

మల్కాజ్‌గిరి పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, వికారాబాద్ జడ్పీచైర్మన్, మల్కాజ్‌గిరి ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునిత మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎం.సుధీర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంత్‌రావు, డిసిసి అధ్యక్షులు ఎస్. హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభా కర్‌గౌడ్, జిల్లా పరి షత్ చైర్మన్ ఎం.శరత్ చంద్రారెడ్డి, పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొనటం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి. ముజీబ్, తూంకుంట మున్సిపాల్టీ, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, బి.నర్సింలుయాదవ్, వైస్ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు జి.మహేందర్‌రెడ్డి, పి.బాలేశ్, మహేందర్ యాదవ్, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కె.శంకర్‌గౌడ్, ఎద్దు నాగేశ్‌యా దవ్, వై.నాగేశ్వ ర్‌గౌడ్, రాంచందర్‌యాదవ్, వి.లక్ష్మారెడ్డి, వి.అశోక్, బి.కిశోర్ యాదవ్, జి.మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, మురలీగౌడ్, బిక్షపతి,ప్రదీప్, అంజనేయులు, పలువు రు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


శంషాబాద్ విమానాశ్రయంలోని 16వ సబ్ జూనియర్ తెలంగాణ స్టేట్ రోల్‌బాల్ చాంఫియన్షిప్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

## సబ్ జూనియర్ స్టేట్ రోల్‌బాల్ చాంఫియన్షిప్ పోటీలు ప్రారంభం

**శంషాబాద్, మార్చి 23, ప్రభాతవార్త** శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిధిలోని డెకథ్లాన్ వద్ద శనివారం సబ్ జూనియర్ తెలంగాణ స్టేట్ రోల్‌బాల్16వ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పోటీలను లాంభనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో హైదరాబాద్, మహబూబ్‌నగర్, మేడ్చల్, జనగాం, రంగారెడ్డి జిల్లాలకు చెందిన స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. రోల్‌బాల్ అండర్ 16 పోటీల్లో పాల్గొన్న జట్ల చిన్నారులకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో రా ష్ట్రస్థాయి రోల్‌బాల్ ఆటల పోటీలు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. యువత ఇలాంటి పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి మంచిపేరు తేవాలని సూచించారు. నేషనల్ లెవెల్ పోటీల్లో విద్యార్థులు పాల్గొని విజయం సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు చంద్రారెడ్డి మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్‌గౌడ్ గణేష్‌గుప్తా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ రఫిక్ బాయ్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా మారుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

**-ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు**

**-కుదిరిన బేరసారాలు.. ఊపందుకున్న క్యాంపు రాజకీయాలు**

**కొడంగల్,మార్చి 23ప్రభాతవార్త**

ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందంతో ఖాళీగా ఏర్పడిన ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల కమీషన్ ఈనెల 28న ఎన్నికల నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడం ధరఖాస్తులను స్వీకరించడం జరిగింది.ఎన్నికల్లో బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్దులను రంగంలోకి దింపడంతో పాటు ఇరు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మన్నే జీవన్‌రెడ్డి పోటీలో ఉండగా బీఆర్ఎస్ తరపున షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన నవీన్‌రెడ్డి పోటీలో ఉన్నారు.వీరి ఇరువురు నామినేషన్‌లు దాఖలు అనంతరం ఎన్నికలపై దృష్టి సారించగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎట్టి పరిస్దితుల్లోను ఎమ్మెల్సీ స్ధానానికి కైవసం చేసుకొని స్వంత జిల్లాలో సత్తా చాటాలని కాంగ్రెస్ క్యాడర్‌ను ఆదేశించడంతో జంప్‌జిలానీల జోరందుకుంది. అంతేగాక ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు సీఎం కొడంగల్‌లో ఓటరుగా నమోదు చేసుకున్నారు.కొడంగల్ నియోజకవర్గంలో 56 మంది ఓటురుగా నమోదు చేసుకున్నారు.కాగా ఇదివరకే పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్,బీజేపీ ఎంపీటీసీలు,కౌన్సిలర్‌లను పార్టీలో చేర్చుకోవడం జరిగింది.ఇదివరకే నియోజకర్గంలోని కోస్గీ,కొడంగల్ మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో వేసుకున్నారు. అలాగే ఆయా మండాల్లోని జడ్పీటీసీలు,ఎంపీటీసీలతో ఇరు పార్టీల నాయకులు బేరసారాలకు దిగినట్లు సమాచారం.అంతేగాక బీఆర్ఎస్ నాయకులు ఒక్కో కౌన్సిలర్‌కు రూ.1లక్ష వరకు ముట్టజెప్పగా కాంగ్రెస్ పార్టీ నుంచి లక్షన్నర వరకు అందించినట్లు విశ్వసనీయ సమాచారం.మరోపక్క ఇరుపార్టీల నాయకులు క్యాంపు రాజకీయాలకు తెరలేపినట్లు తెలుస్తుంది.ఈ క్రమంలో నియోజవర్గంలోని ఓ మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు ఎంపీటీసీ,జడ్పీటీసీలను గోవాకు తరలించినట్లు సమాచారం.ఇదిలావుండగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నికల్లో విజయం ఎవ్వరిని వరిస్తుందో కొద్ది రోజుల వరకు వేచిచూడాల్సిందే మరి.

## కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యకాని హామీలిచ్చి

# ప్రజలను మోసం చేసింది

### మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి,పాల్గొన్న అభ్యర్థులు, ప్రజలు

**పరిగి, మార్చి 23, ప్రభాత వార్త** కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యకానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని ఎస్ గార్డెన్‌లో పరిగి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేశారని అన్నారు. 96 కూలాలను ఏకతాటిపై తీసుకొచ్చిన వ్యక్తి చట్ట సభల్లో బీసీలకు కూడా అవకాశం దక్కాలని పోరాడిన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ అని కొనియాడారు. కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ వచ్చింది కరువు వచ్చిందని ఎద్దేవ చేశారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని, రంజిత్ రెడ్డిని కేసిఆర్ తీసుకువస్తే ఇక్కడి ప్రజలు ఓటు వేసి గెలిపించారని గుర్తు చేశారు. రంజిత్‌రెడ్డి పార్టీ మారడం దుర్మార్గమని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తల శక్తిని తక్కు అంచనా వేస్తున్నారు. శక్తిని చాటి వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రెండు నెలల్లో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. కేసిఆర్ రా ష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యకర్తలు రెండు నెలలు కష్టపడి పని చేసి పారమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ వాణిదేవి మాట్లాడుతూ ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని అన్నారు. మళ్లీ టిఆర్ఎస్ అదికారంలోకి రావడం ఖాయని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రంజిత్‌రెడ్డి మహేందర్‌రెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ సునిత మహేందర్ రెడ్డిపార్టీ మారడం సరికాదన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలేయాదయ్య మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రైతులు అభివృద్ధికి కేసిఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ఇక్కడున్న ఎంపి కనీసం కార్యకరలకు చెప్పకుండా పార్టీ మారాడని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీలను అణిచివేయాలని చూసుందన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ జడ్పిటిసిలు నాగిరెడ్డి హరిప్రియ ప్రవీణ్ రెడ్డి మేఘమాల ప్రభాకర్‌గుప్తా ఎంపిపిలు అరవిందరావు బిఆర్ఎస్ పరిగి మండల అధ్యక్షుడు ఆంజనేయులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి సరేందర్ రాజేందర్ గోపాల్‌రెడ్డి సుభాష్ చంద్రరెడ్డి కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణరథయాత్రను విజయవంతం చేయాలి


జాతీయ మాలమహానాడు రాష్ట్ర సమావేశ వేదికపై ఐక్యతను చాటుతున్న నాయకులు

**ఘట్‌కేసర్, మార్చి 23, ప్రభాతవార్త:** మహనీయుల జయంతి మాసోత్సవంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఏప్రిల్ 2 నుంచి రాజ్యాంగ రక్షణయాత్ర నిర్వహించనున్నట్లు జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీహాలులో శనివారం జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో జాతీయ ప్రధానకార్యదర్శి బైరి రమేశ్ విచ్చేసి మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు మతవిద్వేషాలను రెచ్చగొట్టి రాజ్యాంగహక్కులను ధ్వంస ం చేస్తున్నాయని ఆరోపించారు. మంద కృష్ణమాదిగ అసత్య ప్రచారం చేస్తూ మాలలకు అన్యాయం చేసేలా మాట్లాడుతున్నారని ప్రజలను రాజ్యాంగ పరరక్షణపై చైతన్యం చేసేందుకు ఏప్రిల్ 2 నుంచి రాజ్యాంగ రక్షణ యాత్ర చేపడుతున్నారని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు సామాజిక వేత్తలు సహకరించాలని కోరారు. ఈసమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు, పొలిట్‌బ్యూరో చైర్మన్ అశోధ భాస్కర్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉదండపురం సత్యనారాయణ, మేడి అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిప్పల నర్సింగ్‌రావు, రాష్ట్ర సమన్వయకర్త ర్యాఖం శ్రీరాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి, రాష్ట్ర జైభీమ్ సైనిక్ దళ్ కన్వీనర్ ఆసాధి పురుషోత్తం పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్దాం

### ఉస్మానియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆమంచి నాగేశ్వర్


భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

**షాద్‌నగర్, మార్చి 23, (ప్రభాతవార్త) :** భారత జాతీయోద్యమంలో పోరాటాలు చేసి కేవలం 23 ఏళ్ల వయస్సులోనే ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశ భక్తులు భగత్‌సింగ్ అని ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆమంచి నాగేశ్వర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతుల సందర్భంగా స్వతంత్ర్య భారతం – వర్తమాన పరిస్థితులపై ఏర్పాటు చేసిన సెమినార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆమంచి నాగేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి స్థానిక ప్రజా సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నేడు దేశాన్ని పాలిస్తున్న బీజేపీ కానీ అది తొడుక్కున్న మతం ముసుగు ఆర్ఎస్ఎస్ గానీ జాతీయోద్యమంలో ఏనాడు పాల్గొనలేదని ఆయన ఆరోపించారు. ఇలాంటి కుహనా దేశభక్తులు నేడు తామే అసలైన దేశభక్తులమని చెప్తుంటే హాస్యాస్పదంగా ఉందని దేశభక్తి ముసుగులో ప్రజలందరికీ భ్రమలు కల్పిస్తూ నిరంరతం జాతీయ వాదం పేరుతో యువతను, విద్యార్థులను పక్కదోవ పట్టిస్తున్నా వారు దేశద్రోహులవుతారని అన్నారు. దేశం కోసం, దేశ ప్రజల అభివృద్ధి కోసం పాటు పడే వాళ్లు అసలైన దేశభక్తులు అవుతారు కానీ ఇలాంటి వారు దేశ భక్తులు ఎలా అవుతారని ఆయన విమర్శించారు. అసలైన దేశభక్తులను నేడు దేశద్రోహులుగా చిత్రించి ఉపా చట్టం పేరుతో సంవత్సరాల తరబడి జైల్లో మగ్గేలా చేయడమేనా దేశభక్తి అని ఆయన ప్రశ్నించారు. అతి చిన్న వయస్సులో బ్రిటిష్ దాస్య శృంఖలాల నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడం కోసం తన ప్రాణాళనే తృణప్రాయంగా త్యాగం చేసిన మహానుభావులు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు అని ఆయన కొనియాడారు. భగత్ సింగ్ గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుందని ఆయన 12వ ఏటానే ప్రజా ఉద్యమంగా మారిన జలియాన్ వాలాబాగ్ ప్రాంతాన్ని సందర్శించారని ఆయన గుర్తు చేశారు. అశేష దేశ భక్తి కలిగిన భగత్ సింగ్ జీవితం నేటి విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకోవాలని, సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గోపాల్‌నాయక్, వెంకటప్ప, వెంకటయ్య, శివారెడ్డి, నర్సింలుగౌడ్, శేఖర్‌గౌడ్, కృష్ణ, చంద్రశేఖర్, బాలయ్య, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, సుధాకర్‌రెడ్డి, ఎటూరి కురుమయ్య, రాజు, శ్రీనునాయక్, ఈశ్వర్‌నాయక్, మహిళ నాయకురాలు అరుణ, సమత, కళావతి, జ్ఞానేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల దేశభక్తి వెలకట్టలేనిది



ర్యాలీ నిర్వహిస్తున్న ఎఐవైఎఫ్ కార్యకర్తలు

సైఫాబాద్, మార్చి 23 ప్రభాతవార్త: స్వాతంత్ర పోరాట యోధులు సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్థంతిని పురస్కరించుకుని శనివారం ఎఐవైఎఫ్ నగరంలో ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీ హిమాయత్ నగర్‌లోని ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యాలయం నుంచి ప్రారంభమై రామ్‌కోఠిలోని భగత్‌సింగ్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి నెల్లకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దేశంకోసం భగత్‌సింగ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు దేశం కోసం ఉరితాళ్ళను ముందాడారని, వారికి ఉన్న దేశభక్తి వేలకట్టలేద న్నారు. ఆ మహానుభావుల స్ఫూర్తితో యువత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు.

**బషీర్‌బాగ్‌లోని న్యాయ కళాశాలలో..** భగత్‌సింగ్ ఆశయాల సాధన కోసం యువత ప్రగతిశీల ఉద్యమాలను నిర్వహించాలని బషీర్‌బాగ్‌లోని న్యాయ కళాశాల ప్రిన్సిపల్ గుమ్మడి అనురాధ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్థంతిని పురస్కరించుకుని శనివారం కళాశాల ప్రాంగణంలో వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నాగరాజు, సాంబ, హాఫీజ్‌బాయి, ఫృద్వి, రమేష్, అభి, పావని, చైతన్య, వంశీ, శ్రీను, రవి పాల్గొన్నారు.

## బిసిలను ఐక్యంచేసి రాజ్యాధికారం సాధిస్తాం

### రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య


జెండాఊపి న్యాయయాత్ర ప్రారంభిస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

హైదరాబాద్, మార్చి 23,ప్రభాతవార్త: చట్టసభల్లో చట్టసభల్లో బిసిలకు 50శాతం వాటా దక్కితేనే బడుగు బలహీనవర్గాలకు సంపూర్ణ సాధికారత సాధ్యమని రాష్ట్రంలోని బిసిలందరినీ ఐక్యం చేసి రాజ్యాధికారం సాధిస్తామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎం.పి ఆర్.కృష్ణయ్య అన్నారు. పార్లమెంట్‌లో బిసిబిల్లు ఆమోదానికి అన్నిపార్టీలు మద్దతివ్వాలన్నారు. ఈమేరకు శనివారం బడుగుల రాజకీయ హక్కుల సాధనే లక్ష్యంగా తలపెట్టిన బిసిన్యాయయాత్రను విద్యా నగర్‌లోని బిసిభవన్ వద్ద జెండాఊపి ప్రారం భించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడు తూ జనాభాలో సగభాగం ఉన్న బలహీనవర్గాల ప్రజలకు సరైన భాగస్వామ్యం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బిసిలను ఏకం చేసి హక్కులను సాధించడానికి ఈన్యాయ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. తొలుత యాదాద్రి లక్ష్మీనర్సింహ్మస్వామి దర్శనం అనం తరం నల్గొండలో తొలిసభ జరుగుతుందని పేర్కొ న్నారు. బిసియువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్‌కుమార్ అధ్యక్షత నిర్వహిస్తున్న న్యాయయాత్రలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, అంజి, నందగోపాల్, ఉదయ్, ప్రవీణ్ ముదిరాజ్, రోహిత్, మాపు నాగరాజు, విశాల్, లోకేష్, వరణ్, ప్రీతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టిన బస్సు.. అక్కడికక్కడే మృతి

కుత్బుల్లాపూర్, మార్చి 23 ప్రభాతవార్త: అతివేగంగా వస్తున్న బస్సు ముందునుండి వెళుతున్న ఓ దిచక్ర వాహనదారుడి ఢీకొట్టడంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన షాపూర్‌నగర్‌లో చోటుచేసుకుంది. సంగారెడ్డిజిల్లా హత్నూర్ మండలం మంగాపూర్ గ్రామానికి చెందిన కందాని గణేష్(23) తన బాబాయి వెంకటేష్‌తో కలిసి బాలానగర్‌లోని ఎలక్ట్రిక్ మిషన్ బాగు చేయించుకునేందుకు బైక్‌పై షాపూర్‌నగర్ లేబర్ అడ్డా మీదుగా బాలానగర్ వైపు శనివారం ఉదయం తొమ్మిదిన్నర సమయంలో వెళుతున్నారు. ఇదేసమయంలో ఆర్టీసీ బస్సు బైక్ పక్కగుండా అతివేగంగా వెళుతూ ముందువెళుతున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీనితో బైక్ నడుపుతున్న వెంకటేష్ ఎడమవైపు పడిపోగా వెనక కూర్చున్న కందాని గణేష్ కుడివైపు బస్సుకింద్రికి వచ్చేశాడు.ఇది చూసుకోకుండా డ్రైవర్ వేగంగా బస్సును నడపటంతో బస్సు ముందుటైరు గణేష్ తలపైనుండి, కుడిచేయి పైనుండి వెళ్లిపోయింది. దీనితో కందాని గణేష్ అక్కడికి అక్కడే మృతిచెందాడు.స్థానికులు వెంటనే 108కి, జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని అప్పటికే మృతిచెందిన కందాని గణేష్‌ను, తీవ్రగాయాలకు గురైన వెంకటేష్‌ను ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు జీడిమెట్ల సర్కిల్‌ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు సముచిత స్థానం


ప్రతాప్‌ను సన్మానిస్తున్న పార్టీ శ్రేణులు

పేట్ బషీరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, కెపి విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.ఎం ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అత్యధిక ఓటర్లు కలిగిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానానికి సునీత మహేందర్‌రెడ్డికి టికెట్ కేటాయించి మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానాన్ని దక్కించుకుందని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పేదల దగ్గరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజల్లో తీసుకొచ్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి స్థాయిలో సఫలీకృతులయ్యారని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న పరిపాలన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలతో ఎంతో మంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చేయూతనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై యావత్ తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## విద్యార్థులు క్రమ క్షణతోనే ఉన్నత శిఖరాలకు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జపమాల, ఉమాదేవి

నాచారం, మార్చి 23 ప్రభాతవార్త : విద్యార్థులు క్రమ క్షణతోనే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నాచారం సెయింట్ పాయిస్ డిగ్రి అండ్ పీజీ మహిళా కళాశాల వార్షికోత్సవ వేడుకలను శనివారం సాయంత్రం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెయింట్ పాయిస్ కళాశాలకు మంచి పేరుందని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యేను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, కళాశాల అధ్యక్షురాలు సిస్టర్ రెవ. జపమాల, స్టూడెంట్ కౌన్సిల్ అధ్యక్షురాలు శిరీష రాణి, ఉపాధ్య క్షురాలు ఎల్.ఉమాదేవి, డా.వెలాంగిణి కుమారి, కరస్పాండెంట్ సిస్టర్ అల్ఫోన్సా, పాటు కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను చేసి విశేషంగా ఆకట్టుకున్నారు.

## పట్టుదలతో చదివితే ఏరంగంలోనైనా విజయం

### కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ సాయన్న


జ్యోతివెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సాయన్న, డైరెక్టర్ వెంకట్‌రావు

హైదరాబాద్, మార్చి 23,ప్రభాతవార్త: పట్టుదలతో చదివితే ఏరంగంలోనైనా విజయం సాధిస్తారని కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ సాయన్న అన్నారు. శనివారం బర్కత్‌పురాలోని అవంతి డిగ్రీ, పిజీ కళాశాల ఆధ్వర్యంలో జాంకృత్ 2024 కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు సింగింగ్, డ్యాన్సింగ్, స్టేజ్‌ప్లే, మెహిందీ తదితర పోటీలను నిర్వహించారు. ఈపోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ప్రొఫెసర్ సాయన్న మాట్లాడుతూ విద్యార్థులు స్కిల్స్ ను అభివృద్ధి చేసుకోవాలని అప్పుడే పోటీ ప్రపంచంలో రాణించగలుగుతారని అన్నారు. కామర్స్ విద్యార్థులకు ప్రపంచ వ్యాప్తంగా మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బి.వెంకట్‌రావు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వీర సోమయ్య, కామర్స్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణేష్‌కు దమ్ముంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలి : బిజెపి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ బిజెపి నేతలు

కంటోన్మెంట్, మార్చి 23 ప్రభాతవార్త: రాజకీయ లబ్ధి కోసం కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పదవి కోసం తరుచుగా పార్టీలు మారుతున్నా శ్రీ గణేష్ ఇండిపెండెంట్‌గా నిలబడి పోటీ చేస్తే తాము రాజకీయాల నుంచి తప్పుకుంటామని కంటోన్మెంట్ బిజెపి నేతలు జైనపల్లి శ్రీకాంత్,శంకర్,విజయానంద్‌లు డిమాండ్ చేశారు. శనివారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీగణేష్‌కు వచ్చిన 42 వేల ఓట్లు బిజెపి బలంతోనే వచ్చాయన్నారు. వచ్చే పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేసి తమ సత్తా చూపుతామన్నారు. శ్రీగణేష్ ఫౌండేషన్ పేరుతో కంటోన్మెంట్ ప్రజలను మోసంసం చేశాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అశోక్, అజయ్ యాదవ్, భరత్ కుమార్, వీరవర్ధన్ గౌడ్, ప్రశాంత్, రాజ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజగిరి సీటును భారీ మెజార్టీతో గెలిపించాలి

### పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్


సమావేశంలో పాల్గొన్న సునీత మహేందర్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 23, ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి గెలిచిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని అలాంటి సీటును మరోసారి గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బచ్చురాజు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అభివృద్ధి వేగంగా జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. మల్కాజ్‌గిరి ఎంపీ సీటు గెలవడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరిచినవారం అవుతామన్నారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను మూడు నెలల్లోనే అమలు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, కరుణాకర్ నాయుడు, తూము వేణు, సంజీవరావు, సునీల్ యాదవ్, ప్రతాప్‌రెడ్డి, స్వరూపగౌడ్, రేష్మ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలి


వెంగళ్‌రావునగర్ గురుద్వార్ సమీపంలో సర్దార్ భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ నవీన్ యాదవ్

యూసుఫ్‌గూడ, మార్చి 23, ప్రభాతవార్త : సర్దార్ భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ అన్నారు. శనివారం వెంగళ్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కురుద్వార్ కమాన్ సమీపంలో సర్దార్ భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అజ్జుభాయ్, గురుదీప్ సింగ్, బాబు సింగ్, బల్వంత్‌సింగ్, కుల్వంత్‌సింగ్ పాల్గొన్నారు.

**బోరబండలో...** బోరబండ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్టీ నగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పవనం శివకుమార్(బొట్టు శివ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ వర్ధంతిలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణమోహన్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దశరత్, లక్ష్మణమూర్తి, అప్పాజ్, నారాయణరెడ్డి, వెంకటస్వామి, పద్మ, తులసి, శంకర్ పాల్గొన్నారు.

## చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ

చిక్కడపల్లి, మార్చి 23 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌ను సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్ యాదవ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు వచ్చిన డీసీపీకి స్థానిక ఇన్‌స్పెక్టర్ సీతయ్య స్వాగతం పలికారు. అనంతరం నూతన పోలీసుస్టేషన్‌కు మారిన సందర్భంగా తీసుకున్న చర్యలను, నిర్మాణ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను డీసీపీ అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో వివిధ విభాగాలను సందర్శించి రికార్డులను పరిశీలించి ప్రస్తుతమున్న కేసుల పురోగతి, ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఏఏ నేరాలు ఉన్నాయి, వారి పురోగతి, రికవరీ శాతం ఎంత , అదే విధంగా త్వరలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న చర్యలు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు, అదనపు బలగాలు తదితర వివరాలు తెలుసుకున్నారు. డీసీపీతో జరిగిన సమావేశంలో స్థానిక ఎస్ఐలు నాగరాజు, శశిపాల్‌రెడ్డి, మౌనిక తదితరులు పాల్గొన్నారు. అంతకుమందు స్టేషన్‌కు సంబంధించి సెక్టార్ సబ్ ఇన్‌స్పెక్టర్‌లను తమతమ ప్రాంతాల గురించి వివరాలు తెలుసుకుని సంతృప్తి చెందారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అ

## రాజేశ్వర్‌రావు సేవలు మరువలేనివి

సైఫాబాద్, మార్చి 23 ప్రభాతవార్త: నేటి తరం జర్నలిస్టులకు సీనియర్ పాత్రికేయులు సి.హెచ్.రాజేశ్వర్ రావు మార్గదర్శకులని లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు కొనియాడారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి రాజేశ్వర్‌రావు పనిచేశారని చెప్పారు. ప్రముఖ సీనియర్ పాత్రికేయులు రాజేశ్వర్‌రావు వర్థంతి కార్యక్రమం శనివారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో జరిగింది. రాజేశ్వర్‌రావు పేద, మధ్యతరగతి ప్రజల పక్షాన నిలబడి అనేక కథనాలు రాశారని, ప్రభుత్వాల కళ్ళు తెరిపించారని, ప్రజల పక్షాన నిలబడ్డారని ఆయన సేవలు మరువలేనివని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నక్కా దేవేందర్, రామారావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న దళిత క్రైస్తవ గర్జన సభ

సైఫాబాద్, మార్చి 23 ప్రభాతవార్త: దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 27న గ్రేటర్ చలో హైదరాబాద్ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా సూరారం మెయిన్‌రోడ్‌లోగల అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ భవన్‌లో దళిత క్రైస్తవ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు.దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.

## మాకు న్యాయం చేయాలి


హన్మంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

నిజాంపేట్, మార్చి 23, ప్రభాతవార్త : బాచుపల్లి మండలం డివిజన్ 20 చెరవుపైభాగాన గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి వాస్తవ్యులు బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్‌కు వలస వచ్చారు. రెడ్డి ల్యాబ్ దగ్గరలో హైవే రోడ్డుకు ఆనుకొని నాలుగైదు సంవత్సరాలు ఉండగా బడానేతలు వారిని బెదిరించి ఖాళీ చేయించారు. ప్రస్తుతం ఉంటున్న ఇంద్రానగర్ అంగన్‌వాడి కేంద్రం దగ్గరలో ఒక ప్రస్థానం దగ్గర నివాసం ఉండగా అక్కడ స్థానిక నివాసం ఉన్న వ్యక్తి ఇక్కడి నుండి మీరు వెళ్ళిపోవాలని బెరించారు. అక్కడి నుండి బైరవని చెరువు పొంగునపై భాగాన ఇప్పటికి దాదాపు 20 సంవత్సరాలుగా ఉంటున్నారు. గత ప్రభుత్వం వారికి వారి ఓటు బ్యాంకును వాడుకునానరు తప్పా ఏ రోజు వారి యొక్క మంచి, శాశ్వత పరిష్కారం కొరకు డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కానీ, ప్రభుత్వ స్థలంకానీ సమకూర్చలేదన్నారు.

## యువత దేశ భక్తిని అలవర్చుకోవాలి : జంపనప్రతాప్



అడ్డగుట్ట, మార్చి 23 ప్రభాతవార్త: దేశం కోసం,జాతి సంక్షేమం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు భగత్ సింగ్, రాజుగురు, సుఖ్‌దేవ్ సింగ్‌ల ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని దేశ భక్తిని పెంపొందించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. శనివారం బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్ వద్ద ఎస్వామి వివేకానంద సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 90 3వ వర్ధంతి వేడుకలకు ఆయన పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శశిరాజ్ యాదవ్, భాస్కర్ రెడ్డి, దయానంద్ యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రకాశ్, ముత్యాలు, బాల్‌రాజ్, వర్మ, అజిత్ కళ్యాణ్, వినోద్, స్యామెల్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో బీసీ రాజ్యాధికారసమితి కమిటీలు

### బీసీ రాజ్యాధికార సమితి ఆంధ్రప్రదేశ్ కన్వీనర్‌గా రవీందర్‌కుమార్

చిక్కడపల్లి, మార్చి 23 ప్రభాతవార్త: బీసీ రాజ్యాధికార సమితి ఆంధ్రప్రదేశ్ శాఖ కన్వీనర్‌గా ఎం.రవీందర్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం బాగ్‌లింగంపల్లిలోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో సమితి జాతీయ అధ్యక్షుడు దాసు సురేశ్ చేతులమీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ కుమార్ మాట్లాడుతూ బీసీ మేలుకో, రాజ్యం ఏలుకో నినాదంతో ఆంధ్రప్రదేశ్‌లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ రాజ్యాధికార సమితిలను విస్తరిస్తామని, కొత్త కమిటీలను కూడా నియమిస్తామన్నారు. రానున్న పార్లమెంట్, శాసనసభ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట్ల వారికి ప్రచారం నిర్వహించి, వారి గెలుపుకు కృషి చేస్తామన్నారు.

## హైదరాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా సంతోష్‌గుప్తకు కేటాయించాలి

గోషామహల్, మార్చి 23 ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నుంచి హైదరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేసేందుకు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు పి. సంతోష్‌గుప్తకు కేటాయించాల ని పలువురు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు బిఆర్ఎస్‌అధినేత కెసిఆర్, కార్యానిర్వాహక అధ్యక్షులు కెటిఆర్‌కు విన్నవిస్తున్నారు. ఈమేరకు సంతోష్‌గుప్త సతీమణి మమత గుప్త గన్‌ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్‌గా కొనసాగారు. గోషామహల్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండే సంతోష్‌గుప్తకు హైదరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.పార్టీలు మారే వారికి టిక్కెట్ ఇస్తే పార్లమెంట్ ఎన్నికలు అయిన తరువాత పార్టీ మారుతారన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలల్లో చురుగా ఉండే సంతోష్‌గుప్తకు గోషామహల్,చార్మినార్, మలక్‌పేట్, చంద్రాయణగుట్ట,యాకుత్‌పురా నియోజకవర్గాలలో కూడా సంతోష్‌గుప్త మంచి గుర్తింపు ఉంది. తనకు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వాలని బిఆర్ఎస్ అధిష్టానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## దళిత క్రైస్తవ దండోరా లోక్‌సభ ఎన్నికల్లో 16 స్థానాల్లో పోటి


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గాలి వినోద్‌కుమార్

సైఫాబాద్, మార్చి 23 ప్రభాతవార్త: దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కమిటి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 16 స్థానాల్లో పోటి చేస్తుందని, హైదరాబాద్ స్థానంలో ఎంఐఎంకు బేషరుతుగా మద్దతు ఇస్తున్నామని దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ చెప్పారు. ఈ మేరకు ఆయన తొలి జాబితాను ప్రకటించారు. వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి గాలి వినోద్‌కుమార్, పెద్దపల్లి నుంచి కాశీ సతీష్‌కుమార్‌మాదిగ, మల్కాజ్‌గిరి నుంచి రఘుముద్రి పీటర్, సికింద్రాబాద్ నుంచి కొడమంచలి సునీత, నాగర్ కర్నూల్ నుంచి పుట్టపాగ ఎల్లయ్య, మహబూబ్‌నగర్ నుంచి మామిడి సామ్యేల్, జహీరాబాద్ నుంచి కూనదొడ్డి యిర్మియా, చేవేళ్ళ నుంచి బొల్లిగిద్ద అంజన్‌కుమార్, నిజామాబాద్ నుంచి చెంగాల జోసేఫ్ పోటీ చేస్తారని ఆయన వివరించారు. రెండోవ విడత జాబితాను త్వరలో విడుదల చేస్తామని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

## కవిసామ్రాట్ నోరి నరసింహాశాస్త్రి

### ఉభయ తెలుగురాష్ట్రాల పూర్వ డీజీపీ డాక్టర్ కె.అరవిందరావు


నోరి పురస్కారాలను ప్రదానం చేస్తున్న ఉభయ తెలుగురాష్ట్రాల పూర్వ డీజీపీ డాక్టర్ కె.అరవిందరావు

చిక్కడపల్లి, మార్చి 23 ప్రభాతవార్త: కవిసమ్రాట్ నోరి నరసింహాశాస్త్రి అని ఉభయ తెలుగు రాష్ట్రాల పూర్వ డీజీపీ డాక్టర్ కె.అరవిందరావు అన్నారు. శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో కవసమ్రాట్ నోరి నరసింహాశాస్త్రి 125వ జయంతి మహోత్సవ కార్యక్రమం, ట్రస్ట్ రజతోత్సవాలు నోరి నరసింహాశాస్త్రి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బ్రహ్మశ్రీ నోరి సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నోరి పురస్కారాలను నాగపూర్ కె.కాళిదాస్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ పెన్నా మధుసూదన్‌కు, నోరి యువరచయిత ప్రోత్సాహక పురస్కారాన్ని అవధాని విద్వన్మణి, అవధాన విద్యాకోకిల డాక్టర్ బులుసు అపర్ణలకు అందించి గౌరవించారు. పురస్కారాలను అందించిన అనంతరం అరవిందరావు మాట్లాడుతూ నోరి నరసింహాశాస్త్రి రచనలు వైవిధ్యం విశిష్టమైనవి అని అన్నారు.

## పాతబస్తీలో వైభవంగా హోలీ మహోత్సవాలు


హోలీ మహోత్సవాలలో పాల్గొన్న అగర్వాల్ శిక్షా సమితి చైర్మన్ ప్రమోద్ కేడియా,వ్యాపారులు సునీల్ కుమార్ అగర్వాల్

చార్మినార్,మార్చి 23 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ చార్‌కమాన్‌లో శనివారం సాయంత్రం ది హైదరాబాద్ కట్‌పీస్ క్లాథ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా హోలీ మహోత్సవాలు జరిగాయి. రాజస్థాన్‌కు చెందిన కళాకారులు హోలీ గీతాలను ఆలపించారు. చార్‌కమాన్‌లోని అగర్వాల్ కళాశాల ఆవరణలో జరిగిన హోలీ మహోత్సవాలలో వ్యాపారులు ఆనందోత్సాహాల మధ్య హోలీ వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో

## రోడ్డు పునరుద్దరణకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు


బైరాగిగూడలో ఏర్పాటు చేసిన ఆల్ కాలనీస్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

నార్సింగి, మార్చి 23 ప్రభాతవార్త : గండిపేట మండల పరిధిలోని బైరాగిగూడ-మంచిరేవుల గ్రామాల మధ్య ఉన్న లింక్ రోడ్డు పునరుద్దరణకు సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు అన్ని కాలనీ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం బైరాగిగూడలోని శివపురి కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఆర్డీఓ, తహసీల్దార్, నార్సింగి మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అన్ని పార్టీల నాయకులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ సంఘాల ప్రతినిధులు వెంకటేశ్వర్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్‌లు మాట్లాడుతూ తాతల కాలం నుంచి బైరాగిగూడ - మంచిరేవుల మధ్యన లింక్ రోడ్డు ఉందని, దీన్ని ఆర్మీ అధికారులు కూడా అంగీకరిస్తున్నారని తెలిపారు. ఇటీవల ఓ ప్రైవేటు వెంచర్‌కు చెందిన వారు ఈ లింక్ రోడ్డును మూసి వేయడం జరిగిందని, దీంతో బైరాగిగూడ, గంధంగూడ, హైదర్షాకోట్ గ్రామాలకు చెందిన కాలనీల ప్రజలు నార్సింగి, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్‌సిటీలకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని వివరించారు. కేవలం మూడు రోజులు ఈ రోడ్డు మూత పడడం వలన మా కాలనీలలోని ఉద్యోగులు, విద్యార్థులు 8.కిలోమీటర్ల చుట్టూ తిరుగాల్సి వచ్చిందని తెలిపారు. బైరాగిగూడ-మంచిరేవుల లింక్ రోడ్డును పునరుద్దరించాలని అన్ని పార్టీల నాయకులు, కాలనీ సంఘాల ప్రతినిధులమంతా కలిసి ధర్నా చేస్తే నార్సింగి మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి వచ్చి మా సమస్యను అడిగి తెలుసుకున్నారన్నారు. మేము ధర్నా చేసిన కేవలం 24.గంటల సమయంలోనే మూసివేసిన రోడ్డును తిరిగి రాకపోకలు సాగించేందుకు తెరిపించారని, దీంతో మాకు 8.కిలోమీటర్ల దూరం తగ్గి సౌకర్యవంతంగా మారిందని సంతోషంను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రతినిధులు రమేష్, పింటుఘోష్, వినయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతిపై ప్రాధానోపాధ్యాయుడు, క్లాస్ టీచర్‌పై కూడ కేసు నమోదు చేయాలి

### ఎంఆర్‌పిఎస్ డిమాండ్

**నవాబుపేట, మార్చి 23, ప్రభాత వార్త** ముక్కు పచలారని విద్యార్థి కార్తీక్ మృతికి కారణమైన ప్రధానోపాధ్యాయుడు, క్లాస్ టీచర్‌పై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ తరపున శనివారం మోమిన్‌పేట సిఐ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆర్కతల విద్యార్థి ఉపాధ్యాయులు బయటకు పంపించడంతో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో పాఠశాల నిర్వహణలో బాధ్యత వహిస్తున్న ప్రధానో పాధ్యాయుడు, అటెండెన్స్ వేసిన క్లాస్ టీచర్ కూడ బాధ్యులేనని ఇద్దరిపై కూడా కేసు నమోదు చేయాలని కోరారు. ప్రభుత్వం కార్తీక్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, మరో విద్యార్థి వేణుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎంఎస్‌పి జిల్లా నాయకులు రవికుమార్ ఎంపిఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు కృష్ణ బద్రి నర్సింహా జనార్ధన్ మోమిన్‌పేట నాయకులు అనంతయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్య, సాధికారిత మరింత విస్తరించాలి



అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న దీపిక రెడ్డి తదితరులు

**మొయినాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** మహిళా విద్య, సాధికారిత మరింత విస్తరించాలని, సమానమైన సమాజాన్ని సృష్టించడానికి అది ఉపయోగపడాలని ప్రఖ్యాత వ్యాఖ్యాత, నిష్ణాత కళాకారిణి దీపిక రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2024ను పురస్కరించుకుని శనివారం నాడు కెజి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి దీపిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'మహిళలు పెట్టుబడి పెట్టండి పురోగతిని వేగవంతం చేయండి' అనే ఇతివృత్తంపై ఆమె స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. నృత్య ప్రపంచంలో ఒక మహిళగా తన ప్రయాణాన్ని ఎలా ప్రారంభించిందీ, ఎదుర్కొన్న సవాళ్లను, ఈ దారిలో నేర్చుకున్న పాఠాలను ఆమె వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సత్యనారాయణ, అరిస్టాటిల్ పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.శ్రీనివాస్‌రెడ్డి, డైనమిక్ ఎంటర్‌ప్రెన్యూర్ జి.సౌజన్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డికి సన్మానం



నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న టిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు

**శంషాబాద్, మార్చి 23, ప్రభాత వార్త** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల నియమితులైన నరేందర్‌రెడ్డిని టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు శనివారం కలిసి సన్మానించారు. నరేందర్‌రెడ్డి ఇటీవల శంషాబాద్‌కు బదిలీ కాగా జిల్లా టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు రాచమల్ల సరేష్‌కుమార్ టిఆర్‌ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు రాపోలు పెంటన్న (రాజ్‌కుమార్) లీగల్‌సెల్ నాయకుడు కోనమోల శ్రీనివాస్ పెదిరిపాటి మురళిగౌడ్ శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు.

## చేవెళ్ల పార్లమెంట్‌లో టిఆర్‌ఎస్ జెండా ఎగరేస్తాం

### జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తన్వి రాజుముదిరాజ్

**శంషాబాద్, మార్చి 23, ప్రభాత వార్త** రాబోయే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంపై టిఆర్‌ఎస్ పార్టీ జెండా ఎగరేస్తామని రంగారెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నేరటి తన్వి రాజుముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడూ టిఆర్‌ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని అన్నారు. మాజీ సిఎం కేసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా జిల్లా ఎంతో అభివృద్ధి సాధించిందని అనా న్నరు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్ చేవెళ్ల శేరిలింగంపల్లి మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని గత శాసన సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారని తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు టిఆర్‌ఎస్ పార్టీకే పట్టం కట్టబోతున్నారని జోశ్యం చెప్పారు.చేవెళ్ల నియోజకవర్గం ఓటర్లు గతంలో రెండు సార్లు టిఆర్‌ఎస్‌పార్టీ ఎంపి అభ్యర్తిని గెలిపించారని ఈ సారికూడా కారు గుర్తుకు ఓటేసి టిఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఎమ్మెల్యేలు ప్రకాష్‌గౌడ్ అరికేపూడి గాంధీ కాలేయాదయ్య నేతృత్వంలో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆమె కోరారు.

## రంజిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు



చేవెళ్ల మాజీ ఎంపి రంజిత్‌రెడ్డిని కలిసిన తోల్కట్ట మాజీ సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ నేతలు

**మొయినాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** చేవెళ్ల మాజీ ఎంపి రంజిత్‌రెడ్డిని తోల్కట్ట మాజీ సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.చేవెళ్ల గడ్డపై పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. రంజిత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ కార్యకర్తల్లో కొత్త జోష్ వచ్చిందని అన్నారు. అహర్నిశలు ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### టోకోట్రినాల్స్ యాంటీఆక్సిడెంట్లతో పోషకాహారం

టోకోట్రినాల్స్ విటమిన్ ఇయొక్క ఒకరూపం వాటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఆక్సీకరణం కాలుష్యం మరియు రేడియేషన్ వంటి పర్యావరణ కారకాల వల్ల శరీరంలో ఉత్పత్తి అయ్యే హానికరమైన అణువులవల్ల ఏర్పడేసెల్ డ్యామేజ్‌ను నిరోధించడం లేదా అడ్డుకోవడం వంటి సామర్థ్యం గల పదార్థాలు యాంటీఆక్సిడెంట్లు టోకోట్రినాల్స్ మరియు ఇతర యాంటి ఆక్సిడెంట్లు గుండె జబ్బులు మరియు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో సహా సంభావ్య ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని నమ్మకం.

## ఎన్ఎస్‌యుఐ తాలూకా ప్రధాన కార్యదర్శిగా ఫిరోజ్

**ఆమనగల్లు, మార్చి23, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ తాలూకా ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శిగా ఎండి ఫిరోజ్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ ఫిరోజ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన ఫిరోజ్ గత కొంతకాలంగా ఎన్ఎస్‌యుఐ మండలశాఖలో చురుకుగా పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర అధ్యక్షుడు తాలూకా కమిటీలో చోటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు వెలికితీసి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఎన్ఎస్‌యుఐ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్లూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పున్నదినేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, అభిజిత్‌లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## చిన్నతనం నుండే సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలి

### ప్రముఖ యోగా గురువు రమేశ్‌గురూజీ



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వహాకులు, డైరెక్టర్లు, రమేశ్‌గూరూజీ

**ఆమనగల్లు, మార్చి23, ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుండే ప్రతిఒక్కరికీ సంస్కృతి సంప్రదాయాల విలువలు తెలియజేయాలని ప్రముఖ యోగా గురువు రమేశ్‌గురూజీ అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందుకు కృషి చేయాలని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం పాఠశాల నిర్వహకులు పాదపూజ నిర్వహించారు. పట్టణంలోని వాసవి కన్యకపరమేశ్వరి ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్, రవిందర్‌గుప్తలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. శృతిలయ కల్చరల్ నృత్య అకాడమీ ఆధ్వ ర్యంలో చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో దార్ల చిత్తరంజ న్‌దాస్, శంకర్, రామాచారి, నవీన్, ప్రిన్సిపాల్ విఠల్, ప్రేమ్‌లాల్, అబ్దుల్, శ్వేతా, నర్సింహ్మా, శాస్విని, స్వరూప, లక్ష్మి, సునీత, కళావతి, రాజేశ్వరి, అనురా ధ, రమ్య, బాబు, అన్నపూర్ణ, అంజలి, రాజేశ్వరి, మేఘన, పద్మ, చంద్రకళ తదితరులు ఉన్నారు.

## మానవహక్కుల నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు నియామకపత్రాలు అందజేత



నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, మార్చి 23, (ప్రభాతవార్త) :** జాతీయ మానవ హక్కుల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మహేష్, ఎం.లక్ష్మీనారాయణ రాజు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జాతీయ అధ్యక్షుడు డా.మెహతాబ్‌రాయ్ నియామక ఉత్తర్వులు జారీ చేయగా జాతీయ, రాష్ట్ర నాయకులు డా.సుక్కాడానియల్, వేణు మాదవ్, డా. వెంకన్నబాబు ల చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భ వారు మాట్లాడుతూ... హక్కులను పరిరక్షించి భావితరాలకు అందించాలన్నారు. అనంతరం నూతన సభ్యులు అభినందించారు.

## వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



స్పీకర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న జడ్‌పిటిసి

**పెద్దేముల్, మార్చి 23, ప్రభాతవార్త:** తన కుమారుడి పెళ్ళికి రావాలంటు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు మార్‌కు టీపీసీసీ ప్రదానకార్యదర్శి, పెద్దేముల్ జడ్‌పిటిసి దారాసింగ్ ఆహ్వాన పత్రికను అందజేశారు. టీపీసీసీ ప్రధానకార్యదర్శి, జడ్‌పిటిసి ధారాసింగ్ రెండవ కుమారుడు నవీన్ వివాహ వేడుకకుహజరు కావాలని అసెంబ్లి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శనివారం ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేశారు. వివాహ వేడుకకుస్పీకర్ రావాలంటు ఆహ్వానం పలికిన వారిలో జడ్‌పిటిసి ధారాసింగ్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.ఉత్తంచంద్, పెద్దేముల్ మాజీ యంపిటిసి విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టాలి

### ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ

**చేవెళ్ల, మార్చి 23 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టాలని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ అన్నారు.మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయమైన పోరాటం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం విజయ తీరాలకు చేరుకుందని అన్నారు. దేశ ప్రధాని మోడీ చొరవతో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురితో కూడిన న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వర్గీకరణపై 3 రోజులు పాటు విచారణ జరిపి అతి తొందరలో జడ్జిమెంట్ వెలువడనుందని కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం చొరవతో సానుకూలమైన తీర్పు వస్తుందని సుప్రీం కోర్టు పై కేంద్ర ప్రభుత్వంపై సంపూర్ణ నమ్మకం ఉందని అన్నారు. అదే సమయంలో మాదిగ, ఉపకులాలు కళ నెరవేరబోతున్న సమయంలో మాదిగలు ఉపకులాల ప్రజలు అండగా బీజేపీ పార్టీకి నరేంద్రమోడీ పక్షాన చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డికి మాదిగలు ఉప కులాలు ప్రజలు అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నాయకులు ప్రత్యేక శ్రద్ధతో గ్రామాల్లో ఈ విషయాలను ప్రచారం చేయాలని అలాగే సోషల్ మీడియాలో బలంగా ప్రచారం చేయాలని సూచించారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రచార కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఇంచార్జీగా క్యాసారం శంకర్‌రావుమాదిగ, కో ఇంచార్జీలుగా ప్రవీణ్‌కుమాదిగ, శివశంకర్ మాదిగ, భాను ప్రసాద్‌మాదిగ, సభ్యులుగా శ్రీనివాస్, వెంకటయ్య, ప్రవీణ్‌కు మార్, మహేందర్, ఈ కార్యక్రమంలో శివప్రసాద్, లక్ష్మయ్య, నర్సింలు, మహేందర్,చందు, నరేస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కద్లాల్, మార్చి 23 ప్రభాతవార్త :** కద్లాల్ గ్రామ పంచాయతీ పరిధిలో బిఆర్‌ఎస్ నాయకులు కంబాలపల్లి జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి (ఎల్ఎన్‌రెడ్డి) బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ఆసరాగా ఉంటామని అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని భరోసా కల్పించారు. జంగయ్య కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అం దజేశారు. ప్రజల సంక్షేమం నిమిత్తం, నిరంతరం ప్రజల కోసం పని చేస్తూ, ప్రజల కష్టనష్టాల్లో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాంచంద్రయ్య, బిఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు వెంకటేష్, బిఆర్‌ఎస్ నాయకులు కంబాలపల్లి రాములు, నరసింహ్మా, గూడెపు మహేష్, కంబాలపల్లి అంజి, గురిగిళ్ల కృష్ణ, ఒగ్గు జంగయ్య, రవి, శ్రీకాంత్, ప్రశాంత్, కరుణాకర్, దాసు, రాఘవ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో కృత్రిమ మేథస్సుసాంకేతికపై అవగాహన

**ఘట్‌కేసర్, మార్చి 23, ప్రభాతవార్త:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికకు అనుగుణంగా తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలని భారతీయ సర్వర్‌ల వ్యవస్థాపకులు ఎఎంపీ సీఈఓ డి.సాయిసతీష్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో డిఎల్ఎస్ఎసీలో భాగంగా మూడురోజుల పాటు మొదటి ఉపన్యాసశ్రేణి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏయూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం తాజా సాంకేతికతలపై సాంకేతిక ఆవగాహన పెంపొందించడానికి 'అడా వ్సన్‌డ్ కంప్యూటింగ్'పై విశిష్ట ఉపన్యాస శ్రేణి నిర్వహిస్తున్నారు. ఆధునాతన కంప్యూటింగ్ ప్రస్తుత స్థాయి దినెక్స్ట్ బిగ్ థింగ్ ఇన్ ఎఐపై సాయిసతీష్ అవగాహన కల్పించారు. మొదటిరోజు కన్వల్యూషన్ న్యూరల్ నెట్‌వర్క్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్‌ను అన్వేషించడం, రెండోరోజు హ్యాండ్-ఆన్ సెషన్ నిర్వహించగా శనివారం ప్రాజెక్ట్ ఎక్స్‌పోను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని వివిధ సంస్థల నుంచి 106 మంది విద్యార్థులు నమోదు చేయించుకున్నారు. ఏయూ రిజిస్ట్రార్ బాలాజీఉట్ల, ఎస్ఓఈ డీన్ వి.విజయ్‌కుమార్, కన్వీనర్ ఎ.మల్లికార్జున్‌రెడ్డి, కోకన్వీనర్లు మనోరంజన్‌దాస్, పి.అర్చన, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ రాజేశ్వర్, విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరయాంజాల్‌లో భగత్‌సింగ్ వర్ధంతి



భగత్‌సింగ్‌కు నివాళులు అర్పించిన తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు పెండం లక్ష్మినారాయణ, బి.జైపాల్‌రెడ్డి, పలువురు నాయకులు

**శామీర్‌పేట, మార్చి 23, ప్రభాతవార్త**

స్వాతంత్ర సమరయోధులు భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగ దేవరయాంజాల్ గ్రామంలో భగత్‌సింగ్ విగ్రహంకు పూలమాల వేసి నాయకులు ఘనంగ నివాళులు అర్పించారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగ నివాళులు అర్పించారు. భగత్‌సింగ్ సేవలను పలువురు స్మరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయులు అని పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ బిసిసెల్ అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ, వివిధ పార్టీల నాయకులు శంకర్ గౌడ్, మురళిగౌడ్, ధర్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్, యాదగిరి, నరేందర్‌రెడ్డి, సాయి, మనీష్, మని తేజ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి కౌన్సిలర్ చేయూత



ఆలయ కమిటీ సభ్యుడికి విరాళాన్ని అందిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ శ్రీలతాయాదవ్

**కొడంగల్,మార్చి 23ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని బండల ఎల్లమ్మ దేవాలయ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి కొడంగల్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ శ్రీలతాయాదవ్ చేయూత అందించారు.ఆలయ నిర్మాణానికి గతంలో ఇచ్చిన వాగ్దానం మేరకు తనవంతుగా రూ.1లక్ష50వేలు విరాళం అందించారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఉమాపతిగౌడ్‌కు నగదును అందజేశారు. ఈ సందర్భంగా డిపూ ్యటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవీంద్రయాదవ్ తదిత్తరు లున్నారు.

## దోమల బెడద నివారించాలని మేయర్‌కు వినతి



మేయర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు

**బోడుప్పల్, మార్చి 23 ప్రభాతవార్త:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో 19వ డివిజన్ పరిధిలోని మినీ ట్యాంక్‌బండ్‌లో గుర్రపుడెక్క వలన ఉత్పత్తి అయ్యే దోమల బెడద నివారించడానికి డ్రోన్ ద్వారా మూడు దఫాలుగా దోమల మందు స్ప్రే చేయడానికి, ఓపెన్ నాలా, స్లాబుల కింద పేరుకుపోయిన మురికి, చెత్తను శుభ్రం చేయించాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అలవాల దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసారు. దానికి సానుకూలంగా స్పందించిన మేయర్ సంబంధిత అధికారులకు పనులను త్వరతగతిన చేపట్టాల్సిందిగా ఆదేశాలు జారీ చేసారు.వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయభూమిలోని సభ్యుల సభ్యత్వం రద్దుచేయాలి

**ఘట్‌కేసర్, మార్చి 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో వ్యవసాయ భూమి లేకుండా సభ్యులుగా కొనసాగుతున్న వారి ప్రాథమిక సభ్యత్వం రద్దు చేయాలని డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి శనివారం మేడ్చల్ జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు చేశారు. సోసైటీ సాధారణ సర్వసభ్య సమావేశాలకు సభ్యులు కాకుండా రాజకీయ నాయకుల ముసుగులో హాజరై సభకు ఆటంకం కల్గించే వారిని నిరోధించాలని ఆయన తెలిపారు. నెలకు రూ.9,000ల చొప్పున ప్రయాణ భత్యం పొందిన ఎండి సభ్యుల నిలదీతతో తిరిగి చెల్లించారని ఆయనపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సహకార సంఘంలో సమాచారహక్కు చట్టం 2005 ను అమలు చేయాలని, అమ్మినభూమిని తాకట్టుపెట్టి ఋణాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.పాలకవర్గం సభ్యుల కుటుంబ సభ్యులను అక్రమంగా ఉద్యోగులుగా చేర్చుకున్న వారిపై విచారణ జరిపి అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ధర్మారెడ్డి డీసీఓకు విజ్ఞప్తి చేశారు.



అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

## అమరవీరుల ఆశయాలు యువతకు స్ఫూర్తి

**యాచారం మార్చి23,ప్రభాతవార్త :** భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ యాచారం కమిటీ ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రంలో అమరవీరుల చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లంపల్లి జంగయ్య,ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్షుడు కంబాలపల్లి విప్లవ్ కుమార్ మాట్లాడుతూ....షహీద్ భగత్‌సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల పేరు వింటే చాలు యావత్ భారతీయుల రక్తం గర్వతో ఉప్పొంగుతుందని ఆయన ఆశయాలు,ఆలోచనలు,ప్రశ్నించే తత్వం ఆవేశం యువతకు స్ఫూర్తినీ ఉత్తేజాన్ని కలిగిస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అంజయ్య,బ్రహ్మయ్య,వినోద్ కుమార్, శ్రీమన్నారాయణ,డివైఎఫ్ఐ నాయకులు భగత్, ఉపేందర్, వంశీ, భూషణ్, అభిలాష్, వంశీ,విద్యార్థి యువజన సంఘం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## బొల్లిగుట్ట తండా పాఠశాలలో హోలీ సంబరాలు



హోలీ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

**యాచారం మార్చి23,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని బొల్లిగుట్ట తండాలోని ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా హోలీ సంబరాలను విద్యార్థులు,తల్లిదండ్రులతో నిర్వహించారు.ఈ సందర్భంగా హోలీ గురించి ప్రధానోపాధ్యాయుడు సలవాల నరసింహ మాట్లాడుతూ...హోలీ అనేది రంగుల పండుగ,అలాగే హిందువుల వసంత కాలంలో వచ్చే ఈపండుగను దేశంలో ఘనంగా జరుపుకుంటారని హోలీ రంగుల పండుగ దీని అర్థం సుఖం, దు:ఖం,సంతోషం విచారం వీటన్నిటి మేలు కలయితే హోలీ అని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లీలావతి,మినీ అంగన్‌వాడీ టీచర్ రాములు,ఆయా చక్రి,యూత్ మెంబర్స్ గణేష్,తదితరులు, పాల్గొన్నారు.

## మోడీ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం నిరసన



యాచారం నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

**యాచారం మార్చి23,ప్రభాతవార్త :** మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాల మీద అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా వామపోఆలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం యాచారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఒసదర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య మాట్లాడుతూ...బిజెపి ప్రభుత్వం ఈడి,ఐటి,సిబిఐలను జేబు సంస్థలుగా ఉపయోగించుకొని బిజెపికి వ్యతిరేకంగా ఎవరైతే మాట్లాడుతున్నరో వారిని టార్గెట్ చేస్తున్నాదని ఇప్పుడు ఎన్నికలు వచ్చినవి కాబట్టి మళ్లీ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ఇండియా కూటమిని దెబ్బ తీయడం కోసం కూటమిలో ఉన్న ప్రతిపక్ష పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ ఈడి,ఐటి,సిబిఐలను ఉపయోగించి అరెస్టులు చేస్తూ జైళ్లలో పెడుతుందని అన్నారు.కేవలం ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని బిజెపి నిరంకుశ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గ సభ్యులు బ్రహ్మయ్య, జంగయ్య, శ్రీమన్నారాయణ మండల నాయకులు వినోద్,ఎం.నరేష్,రుపెందర్,బంటి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ సమావేశం

### పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 23, ప్రభాత వార్త:** ఈ నెల 24వ తేదిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం తూంకుంటలో జరుగుతుందని కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాల్సిందిగా పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా తూంకుంటలోని మొగుళ్ల వెంకట్ రాంరెడ్డి గార్డెన్‌లో ఉదయం పది గంటలకు పార్లమెంటు ఇంఛార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ముఖ్య అతిథిగా విచ్చేసే సమావేశానికి మున్సిపల్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శనివారం నాడొక ప్రకటనలో కోరారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

**ఆదిభట్ల మార్చి23,ప్రభాతవార్త :** బెల్ట్ షాపులపై ఎస్ఓటి పోలీసులు దాడి చేసిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఆదిభట్ల సిఐ తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా నిల్వ ఉంచిన బెల్టు షాపులపై పోలీసులు దాడి చేసి మద్యంని స్వాధీనం చేసుకున్నారు.రంగారెడ్డి జిల్లాలోని ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోగల కొంగరకలాన్ గ్రామానికి చెందిన శంకరయ్య అక్రమ సంపాదనకు అలవాటు పడి కొద్దిరోజులుగా బెల్ట్ షాపును నిర్వహిస్తున్నారు.గ్రామంలో నిర్మానుష ప్రాంతంలో మద్యం అమ్ముతుండగా విషయం తెలుసుకున్న ఎస్ఓటి ఆదిభట్ల పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు.ఈ దాడిలో వారి నుండి 88 మద్యం సిసాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ నిర్వహాకానికి పాల్పడిన వారిని రిమాండ్‌కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## జిల్లాలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ కార్యక్రమం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 23, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ప్రపంచ క్షయ దినోత్సవ కార్యక్రమం కూకట్‌పల్లి జోన్‌లో అధికారులు నిర్వహించారు. శనివారం మేడ్చల్ జిల్లాలోని కూకట్‌పల్లి జోన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్ఓలు డాక్టర్ టి.రఘునాధస్వామి, డాక్టర్ రాంకుమార్‌ల ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ దినోత్సవ కార్యక్రమం సందర్భంగ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 24న ప్రపంచ క్షయదినోత్సవం కావటంతో ఆదివారం రావటంతో ముందుగానే శనివారం కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు నిర్వహించారు. ఆ తరువాత జిల్లాలోని టిబి రోగులకు పౌష్టికాహార కిట్‌లను జిల్లా అధికారులు పంపిణీ చేశారు. క్షయను అంతమొందించటానికి కృషి చేస్తామని పలువురు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓలు డాక్టర్ నారాయణరావు, డాక్టర్ ఆనంద్, వైద్య అధికారులు డాక్టర్ సంధారాణి, డాక్టర్ సరస్వతి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ మనుపప్పన్, పలువురు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సత్యగామ గ్రామస్థులు

**నారాయణఖేడ్, మార్చి 23 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్యగామ గ్రామానికి చెందిన 60 కుటుంబాల వారు ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి తాము బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, శంకర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, యాదవరావు, రాములు, గోపాల్‌రెడ్డి, విఠల్, ప్రభు, శ్రీనివాస్‌రెడ్డి, లింగమయ్య, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 26న ఖేడ్‌లో దివ్యాంగులకు బస్సుపాస్ మేళా

**నారాయణఖేడ్, మార్చి 23 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్‌పేట్ బస్టాండ్‌లో ఈనెల 26వ తేది మంగళవారం దివ్యాంగుల కొరకు బస్సు పాస్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మల్లేశయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మల్లేశయ్య మాట్లాడుతూ దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగల్‌పేట బస్టాండ్ కౌంటర్‌లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బస్సు పాస్ మేళా కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా సదరం సర్టిఫికెట్ , ఆదార్ కార్డు జీరాక్స్, ఒక ఫోటో తీసుకుని రావాలని సూచించారు.ఒక వేళ అందుబాటులో లేని వారు అందుబాటులోఉన్న వారితో కూడా పంపించగలరని ఆయన కోరారు. మిగతా వివరాలకు సెల్ 9441071134, 9866762123లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సెల్ ఇంఛార్జి పాండు పాల్గొన్నారు.

## హోలీ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### -సిఐ రేణుక

**అల్లాదుర్గం, మార్చి 23, ప్రభాతవార్త:** అల్లాదుర్గం పోలీసు సర్కిల్ పరిధిలోని అల్లాదుర్గం, పెద్ద శంకరంపేట, రేగోడు, టేక్మాల్ మండలాల పరిధిలోని గ్రామాల్లో హోలీ పండగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ రేణుక సూచించారు. గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ, ఎలా పడితే అలా తమ ఇష్టాను సారంగా రంగులు చల్లి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. గుర్తు లేని వారిపై, పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లే వారిపై రంగులు చల్లవద్దన్నారు. రంగులు చల్లుతూ, రంగు బాటిళ్లను చేతుల్లో పట్టుకుని వాహానాలపై ర్యాలీలు తీయవద్దన్నారు. ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషాలు వెదజల్లేలా పండుగను జరుపుకోవాలని సిఐ రేణుక సూచించారు.

## ఎంపి బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిన శివశంకర్



బిజెపిలో చేరిన జర్నలిస్ట్ శివశంకర్‌కు కండువా కప్పుతున్న బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్

**మనూర్, మార్చి 23, ప్రభాతవార్త:** మండలంలోని మైకోడ్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శివశంకర్ భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో శనివారం బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన శివశంకర్‌ను ఎంపి బిబి పాటిల్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎంపి బిబి పాటిల్ మాట్లాడుతూ జర్నలిస్టుగా శివశంకర్ కరోనా సమయంలో అందించిన సేవలను కొనియాడారు. త్వరలోనే తన అనుచరులు సైతం పార్టీలో చేరనున్నారన్నారు. బిబి పాటిల్‌ను మూడవ మారు పార్లమెంట్ తలుపులు తట్టేలా తమ వంతు చేయుత అందిస్తామన్నారు.

## వికలాంగుడికి సాయిచరణ్ గౌడ్ చేయూత



వికలాంగుడికి కృత్రిమ కాలును పెట్టిస్తున్న సాయి చరణ్‌గౌడ్

**రామచంద్రాపురం, మార్చి 23, ప్రభాతవార్త:** మండలంలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల తండాకు చెందిన వికలాంగుడికి మున్సిపల్ వైస్ చైర్మన్ బాలగౌని రాములు గౌడ్ కుమారుడు, యువ నాయకులు బాలగౌని సాయిచరణ్ గౌడ్ తన స్వంత ఖర్చులతో కృత్రిమ కాలు చేయించి అందించారు. పేద వికలాంగుడు కాలు లేక పడుతున్న అవస్థలను గుర్తించి తన వంతు సహకారం చేశానన్నారు. పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడు సిద్దంగా ఉంటానని సాయిచరణ్ గౌడ్ పేర్కొన్నారు.

## కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న కురుమ సంఘం నాయకులు

**చేర్యాల, మార్చి 23, ప్రభాతవార్త** కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని చేర్యాల కురుమ సంఘం డివిజన్ అధ్యక్షులు బొట్టు శంకర్, ప్రధాన కార్యదర్శి అందె నానిలు రాష్ట్ర ప్రభుత్వాని న్ని కోరారు. కురుమ సంఘం రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు శనివారం పట్టణ కేంద్రంలోని కురుమ కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ 16శాతం ఉన్న కురుమలకు ప్రత్యేక స్థానం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో సూర్ణ శ్రీశైలం, అందె అశోక్, జంగిలి యాదగిరి, మీస సత్యనారాయణ, అందె బీరయ్య, చిగుళ్ళ కొమురయ్య, కామల్ల అనిల్, ఒగ్గు రాజు, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులను మోసం చేసిన ఘనత వెంకట్రామ్‌రెడ్డికే దక్కుతుంది

**-అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాసిన పాపం పోదు**
**-బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు రఘునందన్‌రావు

**సిద్దిపేట రూరల్, మార్చి 23, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా పని చేసినంత కాలం ప్రస్తుత మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి ప్రాజెక్టుల పేరుతో వేలాది మంది అమాయక రైతుల నుంచి భూములు బలవంతంగా లాక్కొని భూ నిర్వసితులను చేసిన ఘనత అయనకే దక్కుతుందని బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివానుభవమండపంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. అమరవీరుల స్థూపం వద్ద వెంక్రటామ్‌రెడ్డి ముక్కునేలకు రాసిన పాపం పోదన్నారు. జిల్లాలో బిఆర్ఎస్‌కు అభ్యర్థి దొరకకపోవడంతోనే ఇతర జిల్లాకు చెందిన వ్యక్తికి పార్లమెంట్ టికెట్ కేటాయించారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్‌కు వెన్నంటి నడిచిన నాయకులు, ఉద్యమకారులు జిల్లాకు చెందిన వారు ఎవరు లేరా అని ప్రశ్నించారు. గత 20 యేండ్ల నుంచి పక్క జిల్లాకు చెందిన తన్నీరు హరీష్‌రావునే సిద్దిపేట ప్రజలు భరిస్తున్నారని మళ్లి ఇతర జిల్లాకు చెందిన వ్యక్తికి మెదక్ పార్లమెంట్ టికెట్ కేటాయించారని తెలిపారు. డబ్బుల కోసమే వెంకట్రామ్‌రెడ్డికి టికెట్ కేటాయించారని అరోపించారు. విశ్రాంత అవినీతి అధికారి అవినీతిని ప్రజలకు వివరిస్తామన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాతపెట్టిన గుణపాఠం రావడం లేదన్నారు. సిద్దిపేట జిల్లాలో కలెక్టర్‌గా పని చేసినంత కాలం ఎవరికి న్యాయం చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి, నాయకులు వంగ రామచంద్రారెడ్డి, విభీషణ్‌రెడ్డి, నరేష్, తోకల ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయకస్వామి దేవాలయంలో రఘునందన్‌రావు పూజలు

**-రఘునందన్‌రావుకు ఘనస్వాగతం పలికిన బిజెపి నేతలు**



రంగనాయకస్వామిని దర్శించుకుంటున్న రఘునందన్‌రావు

**మర్కుక్, మార్చి 23 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలకేంద్రంలోని రంగనాయకస్వామి దేవాలయంలో బిజెపి మెదక్ ఎంపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో రఘునందన్‌రావు జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు మండల బిజెపి నాయకులు రఘునందన్‌రావుకు ఘన స్వాగతం పలుకగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి సన్మానించారు. అనంతరం బిజెపి నాయకులు ఏర్పాటుచేసిన జన్మదిన కేక్‌ను రఘునందన్‌రావు కట్‌చేసి పార్టీ శ్రేణులకు తినిపించగా నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు యెల్లు రాంరెడ్డి, స్థానిక ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రమేష్‌గుప్త, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్‌సింగ్, మండల ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ స్వరూప మల్లేశం, జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు గర్నెపల్లి కృష్ణమూర్తి, కందుల బాలరాజు, రాచకొండ యాదగిరి, పత్తి మహేష్, డాక్టర్ సత్యనారాయణ, రమేష్, రవి, అంజిరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కొవలెంట్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

**సంగారెడ్డి టౌన్, మార్చి 23, ప్రభాతవార్త:** కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ, కార్మికుల ప్రాణాలను బలిగొంటున్న కొవలెంట్ పరిశ్రమపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బివి శివశంకర్‌రావు మాట్లాడుతూ జిల్లాలోని హత్నూర మండలం గుండ్ల మాచనూర్ గ్రామ శివారులోని కొవలెంట్ పరిశ్రమలో మార్చి 5న బ్లాకన 4లో రియాక్టర్ పేలిన సంఘటనలో నీరుడి వినోద్‌కుమార్ (27), ఝుర్కాండ్‌కు చెందిన ఫాదర్‌మారండి (35), లాల్‌బాబ్ తూరీ (37), సాధ్వీన్ రాజమాల్ (45)లు మృతి చెందినట్లు గుర్తు చేశారు. కార్మికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నా యాజమాన్యానికి కనువిప్పు కల్గడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రియాక్టర్ వద్ద పనిచేసే కార్మికులకు సరైన శిక్షణ ఇవ్వకుండా పనులు చేయిస్తుండటం మూలంగానే తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్మికులకు క్వాలిటీ పరీక్షలు నిర్వహించి క్వాలీఫై అయిన కార్మికులచే పనులు చేయించుకోవాల్సి ఉన్నా యాజమాన్యం అవేమి చేయడం లేదని విచారం వ్యక్తం చేశారు. కర్మాగారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఎంప్లాయి కాంఎన్‌సేక్షన్ యాక్టు ప్రకారం వారికి రావాల్సిన ఎంప్లాయి కంపెన్‌సేషన్, ఎక్స్ గ్రేషియా, పెన్షన్, గ్రాజువిటీ, ఇఎస్ఐ పెన్షన్,



విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

యాక్సిడెంట్ బెనిఫిట్, విడిఎ, లీగల్ హెర్ భార్యకు అన్ మ్యారీడ్ పిల్లలకు, వారి తల్లిదండ్రులకు సెక్యూరిటీ ఇచ్చే విధంగా చేసి భార్యకు పర్మనెంట్ ఉద్యోగం ఇప్పించి న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందించినట్లు బివి శివ శంకర్ రావు పేర్కొన్నారు.

# నేడు హద్నూర్‌కు పాదయాత్ర పల్లకి సేవ

**-రాత్రికి దత్తగిరి ఆశ్రమంలో బస**



రాయికోడ్ నుంచి హద్నూర్‌కు చేరుకుంటున్న పాదయాత్ర పల్లకి సేవ

**న్యాల్‌కల్, మార్చి 23, ప్రభాతవార్త:** శ్రీ దత్తగిరి మహారాజ్ (పెద్దప్ప గారు) 45వ వార్షిక అమరతిథిని పురష్కరించుకుని మనూర్ మండలంలోని బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమం నుంచి ఝరాసంగం మండలం బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమానికి 26వ తేదీన చేరుకునేలా పాదయాత్ర పల్లకి సేవ ఆరంభం అయింది. ఈ నెల 20న బుధవారం రాత్రికి పెద్దప్ప జన్మస్థలం బెల్లాపూర్‌లోని ఆశ్రమంలో రాత్రికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి 21న ఉదయం గ్రామం నుంచి పాదయాత్రను ప్రారంభించడం గత 44 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గురువారం ప్రత్యేక పూజలతో, దిగంబర దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా అంటూ భక్తులు నామస్మరణ చేస్తూ పాదయాత్రను ప్రారంభించారు. గురువారం బెల్లాపూర్ నుంచి ప్రారంభం అయిన పాదయాత్ర పల్లకి సేవ మనూర్, పిప్రి గ్రామాల మీదుగా నియోజకవర్గ కేంద్రం అయిన నారాయణఖేడ్ మీదుగా అంత్వార్, రుద్రారం, పైడిపల్లి, పోచారం, ఉసిరికెపల్లి, రాయిపల్లి, సిరూర్, మహబత్‌పూర్, రాయికోడ్ చౌరస్తా, శంశోద్దిన్‌పూర్ మీదుగా 24న న్యాల్‌కల్ మండలంలోని మిర్జాపూర్(ఎన్) గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో పూజలు నిర్వహించి ముంగి గ్రామ శివారులోని ఆదిలక్ష్మి ఆశ్రమంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి రుక్మాపూర్ మీదుగా మండలంలోని హద్నూర్ గ్రామానికి పాదయాత్ర చేరుకుంటుందని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి హహారాజ్ (అప్పగారు), శ్రీ మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌లు తెలిపారు. హద్నూర్‌లో రాత్రికి ప్రవచనాలు, పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## మండల బిజెపి నూతన కమిటీల నియామకం



మండల నూతన కమిటీ

**కొమురవెల్లి, మార్చి 23, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుంచి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని జనగామ అసెంబ్లీ కో-కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల నూతన అధ్యక్షులు బూర్గోజు నాగరాజు అధ్యక్షతన జరిగిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.

### నూతన కమిటీల నియామకం

మండల బిజెపి ఉపాధ్యక్షులుగా బ్రాహ్మణపల్లి బాబు గురువన్నపేట, ఈగ కనకయ్య తపాసుపల్లి, జనగామ తిరుపతి రసులాబాద్, కార్యదర్శులుగా అక్కనపల్లి సంపత్‌రెడ్డి రాంసాగర్, తలారి నాగరాజు మర్రిముచ్చాలలను నియమించారు. మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా మెరుగు హరికృష్ణ రసులాబాద్, దళిత మోర్చా అధ్యక్షులుగా బచ్చల రాజు ఐనాపూర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా జోగ్రిగల శరమందారెడ్డి కిష్టంపేట, ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా శివరాత్రి నరేందర్, మండల లీగల్ సెల్ మండల కన్వీనర్‌గా మెరుగు శరత్‌బాబు, కో-కన్వీనర్‌గా ఐలి గణేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా పుట్ట కనకయ్య తపాసుపల్లిలను నియమించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేశం, బిక్షపతిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశంగౌడ్,ఎక్కలదేవి మధు,మద్దికుంట కరుణాకర్, వంగ శివారెడ్డి, సనాది కరుణాకర్, నరిసింహులు, కనకయ్య, బిక్షపతి, పాండు, ముకుందారెడ్డి, రాజు, నారాయణ,శ్రీనివాసచారి, ముకుందారెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.

## స్వతంత్ర్య సంగ్రామంలో భగత్‌సింగ్ పాత్ర గణనీయమైనది



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, మార్చి24, ప్రభాతవార్త** భారతదేశ స్వతంత్ర్యంలో భగత్‌సింగ్ పాత్ర గణనీయమైనదని నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ గంగవేణి రవి,పాఠశాల డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్‌లు అన్నారు.శనివారం భగత్‌సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి విద్యార్థులతో క్యాండిల్స్ ప్రదర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ యుక్త వయస్సులోనే దేశంకోసం ఉరికొయ్యలను ముద్దాడిన మహానుబావుడు భగత్‌సింగ్ అన్నారు.దేశ స్వతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను తరిమికొట్టి బానిస సంఖ్యల్లను తెంపుకుని స్వతంత్ర్యం సాధించుకుందామని యువతను,విద్యార్థులను ప్రోత్సహించిన ఆదర్శ ప్రాయుడన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినిత్,ఇంచార్జీ జయతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**భగత్‌సింగ్ జయంతి,వర్థింతులు అధికారికంగా నిర్వహించాలి:**
**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్**

భగత్‌సింగ్ జయంతి,వర్ధింతి కార్యక్రమాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు.శనివారం ఆయన 93వ వర్థంతి కార్యక్రమాన్ని పట్టణంలోని అణభేరి,సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అయిలేని సంజీవరెడ్డి,మంజూల,రేవతి,ప్రశాంత్, అజయ్, రమేష్,ఆనందం,బాలరాజు,మహేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన



అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం రిలయన్స్ ఫౌండేషన్ అధికారులు సందర్శించి పాఠశాలల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీచర్లతో మాట్లాడుతూ పాఠశాలలో వసతులు, సౌకర్యాలపై అరా తీశారు. కనీస వసతులను కల్పిస్తామని విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను అందజేస్తామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ పద్మ, మంజుల, శోభ పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో తల్లి బిడ్డలు క్షేమం : సిడిపివో శారద




కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపివో శారద

**చేర్యాల, మార్చి 23, ప్రభాతవార్త** అంగన్‌వాడి కేంద్రాల్లో అందించే పోషకాహారం తీసుకుంటే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని సిడిపిఓ శారద తెలిపారు.శనివారం మండలంలోని ఆకునూరు గ్రామ రైతువేదికలో సిడిపివో శారద, సూపర్‌వైజర్ నాగమణిల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని 28 సెంటర్ల అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.అనంతరం సిడిపివో మాట్లాడుతూ గర్భిణీగా అయినప్పటి నుండి అందుబాటులో దొరికే ఆకుకూరలు, కూరగాయలు,పప్పులు,పాలు, పండ్లు,గుడ్లు,చిరుధాన్యాలు తీసుకోవాలని,బిడ్డ పుట్టిన అరగంటలోపే ముర్రుపాలు శిశువుకు పట్టిఇవ్వాలన్నారు.బిడ్డకు ఆరు-ఏడునెలలు నిండగానే తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని ఆలాగే బిడ్డ వయస్సు పెరుగుతున్న కొద్ది ఆహారం మెతాదు పెంచుతూ రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లి పాలు కచ్చితంగా కొనసాగించాలని గర్భిణీలు, బాలింతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుహాసిని, అంగన్‌వాడీ టీచర్లు టి.ఉమ,కె.శ్యామల,ఎం.మల్లమ్మ,టి.స్వప్న,ప్రణీత,విజయ,కళమ్మ,లలిత,సుజాత ఆశా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## పుస్తెమెట్టెల అందజేత



పుస్తెమట్టెలు అందిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, మార్చి 23, ప్రభాతవార్త :** ధర్మాజీపేట గ్రామానికి చెందిన కాజీపురం కృష్ణవేణి వివాహానికి ప్రజాఇత ఫౌండేషన్ చైర్మన్, దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం పుస్తెమట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల కోసం ఫౌండేషన్ అధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లె రామస్వామి, సంజీవరెడ్డి,ఇల్లెందుల శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ గడ్డపై కాషాయం జండా ఎగరేద్దాం

**-అందోల్ అసెంబ్లి బిజెపి కన్వీనర్ చంద్రశేఖర్**



బిజెపి మండల స్థాయి బూత్ కమిటీల సమావేశంలో నిర్వహిస్తున్న నాయకులు

**అల్లాదుర్గం, మార్చి 23, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ స్థానంపై కాషాయం జండా ఎగిరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వంతు చర్యలు తీసుకోవాలని అందోల్ అసెంబ్లి బిజెపి కన్వీనర్ చంద్రశేఖర్, అల్లాదుర్గం మండల పార్టీ అధ్యక్షులు జి యాదగిరి అన్నారు. శనివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, యాదగిరిలు మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపూ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు కాల రాములు, నాయకులు మారువెల్లి సాయిలు గౌడ్, సదానందం గౌడ్, నీలి రమేష్, కంచర బ్రహ్మాం, కుమ్మరి మారుతి, యాదగిరి, రవి, కిష్టయ్య, హన్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంతో పాటు ఇందిరమ్మ ట్రస్ట్ భవనాలు ఏర్పాటు చేయండి

**-మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి**

**హుస్నాబాద్, మార్చి23, ప్రభాతవార్త** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఇందిరమ్మ ట్రస్ట్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శనివారం హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ మండల అధ్యక్షులు బంక చందు,అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య,కౌన్సిలర్ వల్లపు రాజు,పున్న లావణ్య సది,తాజా మాజీ సర్పంచ్‌లు ముత్యాల సంజీవరెడ్డి,బద్దం రాజిరెడ్డి,సీనియర్ నాయకులు వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి,బొమ్మగాని హరిబాబు,డాక్టర్ అక్కు శ్రీనివాస్,గొర్ల అయిలేష్ యాదవ్,పెరుమండ్ల నర్సాగౌడ్,మైదంశెట్టి వీరన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు